వార్త

# నయనానందకరం నీలిమ కూచిపూడి నృత్యం



కళాభారతిలో కూచిపూడి నత్యం ప్రదర్శిస్తున్న కాకర్ల పూడి నీలిమ

విశాఖపట్నం, మార్చి 13 (ప్రభాతవార్త-కల్చరల్): కూచిపూడి కళాక్షేత్ర వ్యవస్థాపకులు పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినస త్యం, ప్రిన్సిపాల్, నాట్యాచార్య హ రిరామమూర్తిల శిష్యురాలు కాకర్ల పూ డి నీలిమ సోమవారం సాయంత్రం క ళాభారతి ఆడిటోరియంలో ప్రదర్శించి న కూచిపూడి నృత్యాంశాలు నయనా నందకరంగా సాగాయి.

విశాఖ మ్యూ జిక్ అండ్ డాన్స్ అకాడమీ కళాభారతి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో తాండవ నృత్యకం గజానన అంశంతో ప్రారంభమై ఆదిలోనే ఆహూతులను ఆకట్టుకుంది. తరువాత జయదేవ్ అష్టపది రాగమాలికలో రంజకంగా సాగుతూ రాధాకృష్ణుల ప్రేమానురాగా లను అద్దంపట్టింది.

తను ఆరాధించే కృష్ణుడుని కనిపిం చక పోయే సరికి రాధ పడే ఆవేదన, విరహం, ప్రేమ చక్కని హావ భావాల తో నీలిమ చూపించారు. అనంతరం 'ఆనందతాండవమాడే' అంశం చిదం బరంలో నదిరాజు ఆనందంతో తాండ వ మాడే దృశ్యాన్ని ఆకళాకారిణి కమ నీయనర్తనంలో చూపించారు. మృ దంగ జతులకు అనుగుణంగా సూచిం చాయి.

తులసిదాసు భజన్ (రాగమాలిక), నారాయణ తీర్థుల వారి తరంగం, పరులన్న మాట జావళి ఈ కార్యక్రమా న్ని చివరి వరకూ నవరసభరితంగా నడిపించాయి. నృత్య నృత్యాల్లో నర్తకి చూపిన ప్రజ్ఞకు ప్రేక్షకులు చప్పట్లు మార్మోగించారు.

ఈ కార్యక్రమంలో మధ్యలో కూచిపూడి కళాక్షేత్రంలో నృత్యాభ్యాసం చేస్తున్న సెయింట్ జోసఫ్స్ గర్ల్స్ హైస్కూలు అవతరగతి విద్యార్థిని యు. వి.శ్వేత, శ్రీకృష్ణ విద్యామందిర్ 5వ తరగతి విద్యార్థిని ఎస్.వి.ఎన్.ఎస్.సు లక్షణ ప్రదర్శించిన 'కొలువైతివారంగస్వా మి' నృత్యాంశం చూడముచ్చటగా చక్కని సంప్రదాయంలో సాగింది.

ఈ నృత్య ప్రదర్శనకు ఎస్.ఎన్.వి.స త్యభాను (నట్టువాగం), బి.వరహాలు (గానం), ఎ.సత్యవిశాల్ (మృదంగం) అందించిన గాత్ర, వాద్య, సాంకేతిక సహ కారం కార్యక్రమాన్ని మరింత తేజో వంతం చేసింది. అంతకుముందు కళా భారతి అధ్యక్షులు, సి.ఎస్.ఎన్.రాజు, అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పాకలపాటి సూర్యనారాయణరాజు (రవి) జ్యోతి ప్రజ్వలనం చేసి ఈ నృత్య ప్రదర్శనకు శ్రీకారం చుట్టారు.

రిటైర్డు పిఎఫ్ కమిషనర్ ఎస్.వి. ఎస్.ఎస్.రామలింగశాస్త్రి, గాంధీ సెంటర్ కార్యదర్శి కె.ఎస్.శాస్త్రి, డి.ఎస్.ఎన్.రా జు ప్రభృతులు పాల్గొన్నారు.